RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే దిన పత్రిక

ఎలాంటి క్లిష్ట పరిస్థితినైనా
చిరునవ్వుతో
ఎదుర్కొనగలవారే గొప్పవారు
- స్వామి వివేకానంద

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 213
శనివారం, జులై 18, 2026, పేజీలు - 4 వెల : 2/-

# ధరణిలో అక్రమాల దర్యాప్తునకు సిట్..

## బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ మార్పు..

**తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ధరణి పోర్టల్ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు**




హైదరాబాద్:తెలంగాణ కేబినెట్ సమావేశంలో ధరణి పోర్టల్ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భూ రికార్డుల మార్పులు, అక్రమ లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరగనుంది. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పులు, నీటిపారుదల ప్రాజెక్టుల పెరిగిన వ్యయాలకు ఆమోదం తెలిపారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చట్ట సవరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లకు భూ కేటాయింపులకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన, అభివృద్ధి కార్యక్ర మాలకు సంబంధించి కీలక అంశాలపై చర్చించిన కేబినెట్.. ముఖ్యంగా ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమల్లోకి వచ్చిన ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, చేయనున్నారు.

## ఎల్‌పీజీపై తేల్చి చెప్పిన ప్రధాని మోదీ

### : 2014 ముందు నాటి పరిస్థితులకు లింక్



న్యూఢిల్లీ:అమెరికా-ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్క సారిగా భగ్గుమన్నాయి. హోర్ముజ్ జల సంధి వేదికగా ఈ రెండు దేశాల మధ్య రగులుతున్న ఘర్షణల నేపథ్యంలో క్రూ డాయిల్ ధర నెల రోజుల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఈ తాజా పరిణామాలు.. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలను మళ్లీ నష్టాలపాలు చేస్తోన్నాయి. ఫలితంగా పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగొచ్చనే అంచనాలు నెలకొన్నాయి.ఈ పరిణామాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. హర్యానాలోని జింద్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దేశ ఇంధన భద్రతపై కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయంగా ఇంధన సరఫరా స్తంభించిపోతున్నప్పటికీ.. దేశం సురక్షితంగా ఉండటానికి గల కారణాల గురించి వివరించారు. ఈ ఉదయం జింద్ లో హైడ్రోజన్ రైలును రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు.దేశానికి అవసరమైన పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్, వ్యవసాయానికి అత్యంత కీలకమైన రసాయన ఎరువులు ఎక్కువ భాగం హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారానే రవాణా అవుతాయని గుర్తు చేశారు. గత మూడు, నాలుగు నెలలుగా మొత్తం కూడా పేర్కొన్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్..

### నగదు రహిత వైద్య సేవల ప్రారంభం..




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజునా పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, జునజు ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు.ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో జునజు ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది.దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. చేయనున్నారు.

# హైకోర్టులో బీఆర్ఎస్‌కు బిగ్ రిలీఫ్..

## యువ సంగ్రామ సదస్సుకు గ్రీన్ సిగ్నల్..




హైదరాబాద్:బీఆర్ఎస్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్ లభించింది. సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. రోడ్లు దిగ్బంధం చేయకూడదని.. శాంతిభద్రతలకు భంగం కలిగించకూడదని.. పోలీసుల సూచనలు పాటించాలని ఆదేశించింది. కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయడమే తమ సభ లక్ష్యమని బీఆర్ఎస్ పేర్కొంది. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానుండటంతో ఆసక్తికరంగా మారింది.బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సదస్సు'కు తెలంగాణ హైకోర్టు భారీ ఊరట కల్పించింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో శనివారం నిర్వహించనున్న సభకు షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేసింది. శాంతి భద్రతలకు భంగం కలగకుండా, రహదారుల దిగ్బంధం చేపట్టకుండా, రెచ్చగొట్టే ప్రసంగాలు లేకుండా సభ నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. అలాగే పోలీసులు సూచించే అన్ని భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని బీఆర్ఎస్ పార్టీకి ఆదేశించింది.యువ సంగ్రామ సదస్సు నిర్వహణకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ దాదాపు 17 రోజుల ముందే దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. పోలీసులు మాత్రం అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హోంశాఖ న్యాయవాది ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని.. సభా ప్రాంగణంలో పార్కింగ్ సదుపాయాలు కూడా సరిపోవని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.అయితే ఈ వాదనలపై స్పందించిన ధర్మా సనం.. ముందుగానే దరఖాస్తు వచ్చినప్పటికీ ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వానికి సూటి ప్రశ్న వేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిర్వాహకులకు ముందుగానే తెలియజే యాల్సిందని సూచించింది. ఈ క్రమంలోనే కొన్ని షరతులతో సభ నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఈ యువ సంగ్రామ సదస్సు ద్వారా ఎన్నికల సమయంలో హామీల భావిస్తోంది.

### కేంద్రమంత్రి బండి సంజయ్‌కి తృటిలో తప్పిన ముప్పు..

# కాన్వాయ్‌లో ఢీకొన్న వాహనాలు



హైదరాబాద్:కేంద్రమంత్రి బండి సంజయ్ కాన్వాయ్‌కి ప్రమాదం జరిగింది. కాన్వాయ్‌లో ముందు వెళ్తున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న కార్లు వరుసగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే బండి సంజయ్ సహా మరెవరికీ ఎలాంటి గాయాలు కాలేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ఆయన మరో వాహనంలో వెళ్లారు .కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కుమార్‌కు రాజన్న సిరిసిల్ల జిల్లాలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని వాహ నాలు వరుసగా ఒకదానికొకటి ఢీకొనడంతో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం గానీ.. ఎవరికీ గాయాలు గానీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదా స్నగర్ గ్రామం నుంచి గంభీరావుపేటకు వెళ్తుండగా బండి సంజయ్ కాన్వాయ్‌లో ఈ ప్రమాదం జరిగింది.పోలీసులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. బండి సంజయ్ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో ముందు వెళ్తున్న కారు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న వాహనాలు సడెన్‌గా ఆగలేక వరుసగా ఒకదాన్ని మరొకటి ఢీకొట్టాయి. దీంతో బండి సంజయ్ కాన్వాయ్‌లోని కొన్ని కార్ల ముందు, వెనుక భాగాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి.అయితే.. అదే కాన్వాయ్‌లో ప్రయాణిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌తో పాటు ఇతర బీజేపీ నాయకులు, సెక్యూరిటీ సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదం తర్వాత పరిస్థితిని పరిశీలించిన అధికారులు వెంటనే బండి సంజయ్ కోసం ప్రత్యామ్నాయ వాహనాన్ని ఏర్పాటు చేశారు. దీంతో బండి సంజయ్ తన పర్యటనను యథావిధిగా కొనసా గించారు.ఒవైసీ బ్రదర్స్‌కు భయమంటే ఏంటో చూపిస్తాం.. కేంద్రమంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్‌అ ంతకు ముందు.. సిరిసిల్లలో రూ.105 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కార్గిల్ చెరువు పునరుద్ధరణ పనులకు కేంద్రమంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శ లు గుప్పించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం సరికాదని మండిపడ్డారు.

## హైకోర్టులో బుక్కయిన విజయ్ సర్కార్

### 100 కోట్ల ఆలయ స్కాంలో..!



తమిళనాడు: తమిళనాడులో 100 కోట్ల పళని మురుగన్ ఆలయ భూ కుంభకోణంపై కొనసాగుతున్న దర్యాప్తు, రిజిస్ట్రేషన్ విభాగంలోని అంతర్గత అవకతవకలను బయటపెడుతూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్‌లో నాటకీయ మలుపు తీసుకుంది. ఈ స్కాంలో సస్పెండ్ అయిన కొడైకనాల్ తాత్కాలిక సబ్-రిజిస్ట్రార్ జస్టిన్ మణికందన్ ముందస్తు బెయిల్ విచారణ సందర్భంగా, డిఫెన్స్, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య జరిగిన వాదనల్లో మరో కొత్త అధికారి ప్రమేయం వెలుగులోకి వచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, హైకోర్టు నిందితుడికి షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.జస్టిన్ మణికందన్ తరఫున హాజరైన డిఫెన్స్ న్యాయవాది ఆయన జూలై 6న 100 కోట్ల ఆస్తిని వాస్తవంగా రిజిస్టర్ చేయలేదని బాంబు పేల్చారు. దానికి బదులుగా బాలచందర్ అనే మరో సబ్-రిజిస్ట్రార్ జూలై 3న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశారని వాదించారు. తమిళనాడు ప్రభుత్వం దురుద్దేశంతో వ్యవహరించిందని, ప్రతీకార చర్యగా బాలచందర్‌ను విచారణ నుండి ఉద్దేశపూర్వకంగా కాపాడుతూ జూలై 6న కేవలం ప్రత్యామ్నాయ డ్యూటీలో ఉన్న మణికందన్‌ను బలిపశువు చేసిందని వాదించారు. అయితే ఈ ఆరోపణలను టీవీకే ప్రభుత్వం ఖండించింది.

### వలస డ్రైవర్లను మాజీ సైనికులతో భర్తీ చేస్తాం..

## ట్రంప్ కొత్త ప్రతిపాదన



అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. దేశంలోకి అక్రమంగా వలస వచ్చి ట్రక్ డ్రైవర్లుగా మారిన వారిని తప్పించి ఆ బాధ్యతలను మాజీ సైనిку లకు అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. దేశంలోకి వలస వచ్చిన అనేక మంది డ్రైవర్లు మద్యం, డ్రగ్స్ మత్తులో తూగుతూ అనేక మంది మరణాలకు కారణమవుతున్నారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే అమెరికాలోని వేల మంది వలసదార్లు చిక్కుల్లో పడే ప్రమాదం ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.'త్వరలో మా ప్రభుత్వం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతోంది. దేశంలో అక్రమంగా ఉంటూ అనేక మంది ట్రక్ డ్రైవర్లపై చర్యలు తీసుకోబోతున్నాం. వీళ్లల్లో చాలా మంది మద్యం, డ్రగ్స్ మత్తులో తూగుతుంటారు. రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ బోర్డులను కూడా వీరు చదవలేరు. వీళ్లు మనకు అవసరం లేదు. కానీ మన రోడ్లపై వీళ్లు ట్రక్‌లతో దూసుకెళుతున్నారు. వీళ్ల స్థానాన్ని మాజీ అమెరికా సైనికులతో భర్తీ చేస్తాము. ఈ దిశగా మాజీ సైనికులకు శిక్షణ ఇస్తాము. ట్రక్ డ్రైవింగ్ నేర్పిస్తాము' అని ట్రంప్ పేర్కొన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అమెరికా మిలిటరీ కోసం ట్రంప్ చెప్పారు.

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం

# పార్లమెంటరీ పార్టీ భేటీ




అమరావతి, జులై 17: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు కొన్ని రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమా వేశమైంది. సభలో అనుసరించాల్సిన వ్యూహాలతోపాటు చర్చించాల్సిన అంశాలపై వారు చర్చిస్తున్నారు. ఈ భేటీకి పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన టీడీపీ ఎంపీలు హాజరయ్యారు. పార్లమెంటరీ వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభమవుతాయి. ఆగస్ట్ 13వ తేదీతో ముగుస్తాయి. ఈ అంశాలపై వారు చర్చిస్తున్నారు. ఆ వివరాలు..పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, నిర్వాసితుల పునరావాస కార్యక్రమాలు.రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు పెట్టుబడుల ఆకర్షణ.రాయలసీమకు సాగునీటిని అందించేందుకు చేపట్టాల్సిన గోదావరి - పెన్నా నదుల అనుసంధాన ప్రక్రియ, కార్యాచరణ. విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు, రైల్వే భూముల కేటాయింపు, జోన్ పూర్తిస్థాయి కార్యకలాపాల ప్రారంభం.రాష్ట్రంలో నూతన పెట్రోలియం రిఫైనరీల ఏర్పాటు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి, భారీ పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన అంశాలు.సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారం, ఫేక్ న్యూస్ కట్టడి, వ్యవస్థలపై జరుగుతున్న దాడుల అంశాన్ని పార్లమెంట్ వేదికగా లేవనెత్తడం.పార్లమెంట్ సభ్యులు లేవనెత్తిన తమ నియోజ కవర్గాల సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అంశాలు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

**- పాపన్నపేటలో విషాద ఛాయలు**

**మెదక్ టుడే న్యూస్ జూలై. 17 మెదక్ జిల్లా రిపోర్టార్ పి. దుర్గేష్ గౌడ్**

జీవనోపాధి కోసం జీవాలను (మేకలు/గొర్రెలు)విక్రయిస్తూ కుటుంబాలను పోషిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఘోర రోడ్డు ప్రమాదంలోమృతిచెందడంతో పాపన్నపేట మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది.వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన చిన్నకటికే రషీద్ (46), మరెల్లి రాములు (50), చిన్నకటికే గౌస్ గురువారం రాత్రి సుమారు 70 జీవాలను నాలుగు చక్రాల గూడ్స్ వాహనంలో ఎక్కించుకుని హైదరాబాద్‌లోని చంగిచర్ల జీవాల మార్కెట్‌కు బయలుదేరారు .మధ్యలో కీసరగుట్టటోల్‌గేట్సమీపానికి చేరుకున్న అనంతరం డ్రైవర్ రాములుకు నిద్ర రావడంతో వాహనాన్ని రహదారి పక్కన నిలిపారు. అనంతరం రషీద్, రాములు వాహనం ముందు భాగం వద్ద కింద నిద్రించగా, గౌస్ వాహనం లోపలే విశ్రాంతి తీసుకుంటున్నాడు.ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో అతి వేగంగా వచ్చిన గుర్తుతెలియని లారీ నిలిపి ఉంచిన గూడ్స్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో గూడ్స్ వాహనం ముందుకు దూసుకెళ్లి కింద నిద్రిస్తున్న రషీద్, రాములిపైకి ఎక్కింది. అనంతరం లారీ కూడా వారి మీదుగానే వెళ్లిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.వాహనం లోపల నిద్రిస్తున్న గౌస్‌కు కాలు విరగడంతో పాటుతీవ్రగాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి గౌస్‌ను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి





తరలించారు. అనంతరం పోలీసులకు, మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి రోదనలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ కలచివేశాయి.ఈప్రమాదంతోపాపన్నపేటలో విషాదఛాయలుఅలుముకున్నాయి. కష్టపడి జీవనోపాధి సాగిస్తున్న ఇద్దరు వ్యక్తులుఒక్కసారిగా మృతి చెందడంతో గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.స్థానికులుమృతులకునివాళులర్పిస్తూవారి కుటుంబాలకుప్రభుత్వం తగిన ఆర్థికసహాయంఅందించాలనికోరారు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని లారీకోసంగా లింపుచర్యలుచేపట్టినట్లు సమాచారం.

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశం: సరూర్ నగర్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని హర్ష పిలుపు

**రామచంద్రపురం, జూలై 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



పటాన్‌చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, నేడు సరూర్ నగర్ వేదికగా జరగబోయే 'యువ సంగ్రామ సదస్సు'ను అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతం చేయాలని తెల్లాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హర్ష పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పాల్గొని యువత తమ శక్తిని ప్రదర్శించాలని ఆయన కోరారు.సరూర్ నగర్ సదస్సుకు భారీ తరలింపుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో, తెల్లాపూర్ నుండి సుమారు 400 నుండి 500 మంది యువకులు పెద్ద ఎత్తున జిఎంఆర్ పాయింట్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుండి సుమారు 5,000 మందికి పైగా కార్యకర్తలు, యువకులు కలిసి సరూర్ నగర్ సదస్సు ప్రాంగణానికి తరలివెళ్తారని హర్ష వెల్లడించారు. ఈ భారీ ప్రదర్శన ద్వారా పార్టీ పట్ల యువతకున్న ఆదరణను చాటిచెబుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.యువతకు పిలుపు"మన ప్రియతమ నాయకుడు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నగారి ఆదేశాలను శిరసావహిస్తూ, సరూర్ నగర్‌లో జరగబోయే యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయడం మన బాధ్యత. తెల్లాపూర్ యువత అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని, మన ఐక్యతను నిరూపించాలని కోరుతున్నాను," అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హర్ష పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి కార్యకర్త మరియు యువజన నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించి, సదస్సును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పటాన్‌చెరులో ఎస్ఐఆర్ శిబిరాల పరిశీలన: అధికారులతో కలిసి పర్యటించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి.





**పటాన్‌చెరు, జూలై 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పటాన్‌చెరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేక సారాంశ సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి శుక్రవారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్ మరియు పటాన్‌చెరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ శిబిరాలను వారు సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరాల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్ మరియు కలెక్టర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారుల పనితీరుపై ఆరా తీశారు.గడువులోగా పనులు పూర్తి చేయాలి:ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం ప్రభుత్వం గడువును పొడిగించిన నేపథ్యంలో, మిగిలిన పనులను నిర్ణీత సమయంలోగా వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని కమిషనర్ మరియు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, పటాన్‌చెరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అమీన్‌పూర్ ఏఈఆర్ఓ అమీన్‌పూర్ తహసీల్దార్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, అమీన్‌పూర్ ఏఎంసీ ప్రతినిధులు, బూత్ స్థాయి సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు

## నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళలకు మూడు నెలల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభంలి





**మెదక్ టుడే న్యూస్ జులై 18** మెదక్ జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ పట్టణంలోని రషీద్ కాలనీలోని పాత మసీదులో నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళల కోసం మూడు నెలల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, ఎన్ఐ--ఎంఎస్ఎంఈ, హైదరాబాద్ నిర్వహిస్తున్న ఈ శిక్షణలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులో ఉపాధి ఆధారిత శిక్షణ అందించనున్నారు.ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎం.డి. సుఫీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఉపేందర్, 11వ వార్డు కౌన్సిలర్ నస్రీన్ బేగం, 12వ వార్డు కౌన్సిలర్ అనీస్ ఫాతిమా సంయుక్తంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ఫాజిల్, ఎం.డి. ఇమ్దాద్ అలీ, మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ సామీ, ఎం.డి. ఇస్మాయిల్, సయ్యద్ హషీమ్, ఎం.డి. హమీద్, సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, మహిళలు, శిక్షణార్థులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నూతన భవన నిర్మాణాలకు స్థల పరిశీలన చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**మెదక్,జూలై,17,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

జిల్లాలోని నూతన మండలాలలో తహసిల్దార్ కార్యాలయానికి, సబ్ రిజిస్టర్ కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి స్థలం సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి గూగుల్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,నూతన మండలాలైన హవేలీ ఘనపూర్ ,నిజాంపేట, చిలిపిచేడు మండలాలకు తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూసేకరణ త్వరితగతినచేపట్టాలన్నారు.మెదక్ ,నర్సాపూర్, రామాయంపేట డివిజన్ పరిధిలో రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థల సేకరణను వేగవంతం చేసి , స్థల సేకరణ సంబంధిత ఫైళ్లను ఉన్నతాధికారులకు నివేదించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,ఆర్డీవోలు, రమాదేవి, రామకృష్ణ బవయ్య,తహసిల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగులో వైవిధ్యాన్ని పాటించాలి

**- పంటల సాగు పై అవగాహన**
**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**





**మెదక్, జూలై 17 (మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

?ఎన్ లినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరికి ప్రత్యామ్నాయ తక్కువ నీటి వినియోగ పంటల సాగు చేసేలా? రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోఎన్ లినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలన్న అంశంపై వ్యవసాయ,ఉద్యాన వన శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా,సాగులో వైవిధ్యాన్ని పాటించి,తక్కువ నీటి వినియోగంతో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగుచేయాలని ఆమె సూచించారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు వీలుగా మిల్లెట్స్,కూరగాయలు,పప్పు దినుసులు,పామాయిల్ సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల కంటే ఆరుతడి పంటలు,తక్కువ రోజుల్లో చేతికి వచ్చే రకాలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు పర్యటించి,ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైన పంటల వివరాలను రైతులకు వివరించాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు బిందు,తుంపర్ల సేద్యం వంటి ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ తగిన సలహాలు,సూచనలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. బోరు బావుల ద్వారా పంట సాగు చేస్తున్న రైతులు వరి సాగు చేయొద్దని,రానున్న రోజుల్లో భూ గర్భ జలాలు తగ్గిపోయి నీటి కొరత ఏర్పడుతుందని తద్వారా పంట నష్టం వస్తుందని సూచించారు. కూరగాయలు సాగుకు ప్రభుత్వం ఎకరాకు 9,600 రూపాయలు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. సాగు చేయాల్సిన పంటలపై జిల్లా కంటింజెంట్ (జిల్లా అత్యవసర ప్రణాళిక) ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ,ఉద్యాన అధికారులను ఆదేశించారు.?ఈసమావేశంలో స్థానిక అదనపు కలెక్టర్ నగేష్,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్,వ్యవసాయ శాఖ సిబ్బంది,ఏఓ,ఏఈవోలు పాల్గొన్నారు.

# పక్కగా భూముల రీసర్వే

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్,జూలై,17,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
పక్కగా భూముల రీసర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం అల్లదుర్ మండలకేంద్రం లోనీ నిర్వహించిన భూముల రీసర్వే గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,భూ సమస్యలు తలెత్తకుండా ,ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించేలా భూమి రీ సర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు.రైతులకు భూ వివాదాలు లేకుండా చేసి , ప్రతి భూ కమతానికి భూధార్ అందిస్తామన్నారు. భూ పటాలను ప్రక్షాళన చేయాలన్నారు. పక్కగా భూ రీసర్వే చేసి హద్దులను నిర్ణయించేందు కే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు.అనంతరం టేక్మాల్ మండలంలో విలేజ్ బౌండరీ సంబంధిత తాసిల్దార్ తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దు వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు చేకూరే విధంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ఈ కార్యక్రమం ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్ ,స్థానిక తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# నేడు చేగుంటకు మంత్రి వివేక్ రాక



చేగుంట జులై 17 మెదక్ టుడే న్యూస్
శనివారం చేగుంట మండల కేంద్రంలో జరిగే రెండు కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరుకానున్నారు.శనివారం ఉదయం 9 గంటల 15 నిమిషాలకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎల్ నినో ప్రభావంపై నిర్వహించే అవగాహన సదస్సుకు, అనంతరం చేగుంట జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతారు.ఈ సందర్భంగా మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో ఆదేశించారు. మంత్రి పర్యటన దృష్ట్యా పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాట్లు చేస్తోంది.

# కొత్తపల్లికి వస్తూ .. తిరిగిరాని లోకానికి



పాపన్నపేట,జూలై 17, (మెదక్ టుడే న్యూస్)
ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీ కోనగా చికిత్స పొందుతు వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లిలో గురువారం చోటుచేసుకుంది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కుటింబీకుల సమాచారం మేరకు వివరాలు .. కొత్తపల్లి గ్రామానికి చెందిన బ్యాగారి దుర్గయ్య (75) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత మంగళవారం ఎల్లపూర్ లో పని ఉందని ద్విచక్రవాహనం మొపేడ్ పై న్యత వెంకటేశం ను తీసుకొని వెళ్లి ఎల్లాపూర్ లో పని ముగించుకొని తిరిగి స్వ గ్రామమైన కొత్తపల్లి వస్తున్న క్రమంలో శానాయిపల్లి గ్రామ శివారులో వెనుకనుండి అతి వేగంగా వచ్చిన టిప్పర్ టి ఎస్ 08యు జె 9679 గల టిప్పర్ లారీ వీరి వాహనాన్ని ఢీ కొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108వాహనం, పోలీసులకు సమాచారం అందివ్వడంతో 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా దుర్గయ్య పరిస్థితి విషమంగా ఉండడం తో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. గత రెండు రోజులుగా చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

# ఇంద్రేశంలో ప్రేమ .. సంసారంలో బాధ



పాపన్నపేట,జూలై,17( మెదక్ టుడే న్యూస్)
మనస్థాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అర్కెల గ్రామంలో శుక్రవారం జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన చిట్యాల ఉదయ్ కుమార్(23) కూలీ పనులు చేసుకుంటూ హైదరాబాద్ లో ఉంటున్నారు.అక్కడ ఉన్న సమయంలో పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన రాధను ప్రేమ వివాహం చేసుకున్నాడు.గత కొన్ని నెలలుగా దంపతుల మధ్య గొడవ జరగడంతో భార్య తన పుట్టింటికి వెళ్ళిపోయింది.దీంతో అప్పటి నుంచి అతను గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు.ఈనెల 15న భార్యను కాపురానికి రమ్మని పిలవడానికి వెళ్లగా ఆమె కాపురానికి రాను అని నిరాకరించింది.ఈ క్రమంలో మనస్తాపం చెందిన ఉదయ్ కుమార్ గురువారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.శుక్రవారం ఉదయం గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



పాపన్నపేట,జూలై,17, మెదక్ టుడే న్యూస్ :
మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా మాతను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయన ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు,సిబ్బంది స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వారికీ తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ.

మెదక్,జూలై,17,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
శుక్రవారం వెల్దుర్తి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంనుజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు.వర్షాకాలంలో ఆడపిల్లలు ఆరోగ్యంగా వుండాలని , వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , ఈ సీజన్ లో ముఖ్యంగా జలుబు, జ్వరం, దగ్గు, ఫ్లూ, న్యుమోనియా,మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, వాంతులు విరేచనాలు మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం వుందని, కాబట్టి కలుషిత ఆహారం, నీరు తాగవద్దని, వేడి వేడి ఆహారాన్ని తినాలని, శుభ్రమైన మంచి నీటినే తాగాలని, ఆహార పదార్థాలపై మూతలు తప్పక పెట్టాలని, ఈగలు, దోమలు లేకుండా చూడాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, చేతుల పరిశుభ్రత తప్పక పాటించాలని, జలుబు, జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలని, తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు మోచేతిని అడ్డం పెట్టుకోవాలని, 14 - 15 సంవత్సరాల మధ్య వున్న అమ్మాయిలు హెచ్.పి.వి. వ్యాక్సిన్ తప్పక తీసుకోవాలని , జిల్లాలో ఇప్పటివరకు 70 % హెచ్.పి.వి. ఇమ్మ్యునైజేషన్ పూర్తిచేశామని, మిగిలిన వారికి కూడా టీచర్లు, తలితండ్రుల భాగస్వామ్యంతో పూర్తి చేస్తామని, దీనివల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్, మరియు ఇతర క్యాన్సర్ ఇన్ఫెక్షన్లు రాకుండా ముందస్తుగానే నివారించవచ్చని, మొన్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నాడు అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోని వారు 20 వ తేది నాడు నిర్వహించే మాపప్ కార్యక్రమం రోజున



తప్పక తీసుకోవాలని, చదువు కుంటున్న పిల్లలు చదువులు పూర్తి అయ్యేంతవరకు , తమ కాళ్ల మీద సొంతంగా నిలబడే వరకు , కనీసం 21 సంవత్సరాల వయసు దాటిన తర్వాతే పెళ్లి గురించి ఆలోచించాలని, మానసికంగా , శారీరకంగా పూర్తిగా ఎదగని యుక్త వయసులో తొందరపడి పెళ్లి చేసుకోవడం వల్ల శారీరక , మానసిక సమస్యలు చాలా వస్తాయని, రక్తహీనతతో బాధపడుతారని, అలాంటి చిన్న వయసులో గర్భం ధరించడం వల్ల గర్భస్రావాలు జరుగుతాయని, పుట్టబోయే శిశువు కూడా సరైన బరువు లేక అనారోగ్యంతో పుడుతార, కావున పెళ్లి విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకొని శారీరక మానసిక సమస్యలు కొని తెచ్చుకోవద్దని తెలిపారు.హాస్టల్ రూంలను, వంటలు చేసే సామాగ్రిని, కిచెన్ ను, తాగునీటిని , వాష్ రూంలను, నీరు బయటికి పోయే నాళాలను , పాఠశాల ఆవరణను పరిశీలించి పరిశుభ్రత, ఫుడ్ పాయిజనింగ్ కాకుండా, దోమలు పుట్టకుండా , కుట్టకుండా , వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ హెడ్ మాస్టర్ , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తెలియజేశారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్‌హెచ్‌వోల ప్రత్యేక పూజలు

అమీన్‌పూర్, జూలై 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్‌పూర్ మరియు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లు శుక్రవారం బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమీన్‌పూర్ ఎస్‌హెచ్‌వో ప్రవీణ్ రెడ్డి, రామచంద్రాపురం ఎస్‌హెచ్‌వో లాలూ నాయక్ ఆలయానికి చేరుకోగా, దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ నూతన అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఈవో దేవనాదం, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొని, నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్‌హెచ్‌వోలకు తమ అభినందనలు తెలియజేశారు.



# ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ భరోసా: రూ. 2.50 లక్షల ఎల్ఓసిని పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జూలై 17:మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి
ఆపద సమయంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరులో జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఎల్ఓసి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయాన్ని పారదర్శకంగా అందిస్తుందని తెలిపారు.బాధిత కుటుంబానికి సాయం:అమీన్‌పూర్ డివిజన్‌కు చెందిన కూరపాటి రేణుక గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని సంప్రదించి, సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రూ. 2.50 లక్షల విలువైన ఎల్ఓసిని మంజూరు చేసింది. ఈ పత్రాలను రేణుక కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న వారు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ సాయం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింగ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్ అమలుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలి

మెదక్,జూలై,17(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
మెదక్ పట్టణ అభివృద్ధికి అత్యంత కీలకమైన నూతన మాస్టర్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని మెదక్ పట్టణ టీఆర్ఎస్ కన్వీనర్, 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు దాదాపు 40 సంవత్సరాల క్రితం రూపొందించిన పాత మాస్టర్ ప్లాన్‌ల స్థానంలో నూతన మాస్టర్ ప్లాన్‌లు రూపొందించే ప్రక్రియలో భాగంగా, గత పాలకవర్గం మెదక్ పట్టణానికి సంబంధించిన సమగ్ర సర్వేలను పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల ఆ ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, నూతన మాస్టర్ ప్లాన్ అమలుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల మెదక్ పట్టణ అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ లేకపోవడంతో కొత్త భవనాలకు నిర్మాణ అనుమతులు జారీ



కావడం లేదని, దీంతో ప్రజలు అక్రమ నిర్మాణాల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఫలితంగా మున్సిపాలిటీకి రావాల్సిన నిర్మాణ అనుమతి ఫీజులు, ఆస్తి పన్నులు వంటి ఆదాయం కోల్పోయి ఆర్థికంగా నష్టపోతోందని పేర్కొన్నారు.ఇప్పటికే మాస్టర్ ప్లాన్ పరిధిలో నిర్మించిన భవనాలకు బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( బీఆర్ఎస్) ద్వారా పూర్తి స్థాయి అనుమతులు కల్పించాలని, అలాగే మెదక్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్‌ను వెంటనే ఆమోదించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసి మెదక్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్‌కు త్వరితగతిన ఆమోదం వచ్చేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ పట్టణ భవిష్యత్ అభివృద్ధి దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మామిళ్ల ఆంజనేయులుమెదక్ పట్టణ బిఆర్ఎస్ కన్వీనర్5వ వార్డు కౌన్సిలర్

# లంచాలు ఇస్తే ఏ నిర్మాణమైనా చెల్లుబాటేనా.?

- అధికారుల అండతో అక్రమ రిసార్ట్ నిర్మాణం
- తుర్కయంజాల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు
- బ్రాహ్మణపల్లి వాడ ఏబీఎన్ కాలేజీ సమీపంలో భారీ అక్రమ రిసార్ట్ నిర్మాణం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలకు తూట్లు
- వెంటనే కూల్చివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్







**హైదరాబాద్,జూలై,17,మెదక్ టుడే న్యూస్(స్టేట్ బ్యూరో)**
తుర్కయంజాల్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్లు మూసుకుని వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ తీవ్రం అవుతున్నాయి. బ్రాహ్మణపల్లి వాడలో ఏబీఎన్ కాలేజీ సమీపంలో భారీ స్థాయిలో రిసార్ట్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్యమా.? లేక లంచాల కోసం అక్రమాలకు అండగా నిలుస్తున్నారా.? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం నిర్మాణాలకు అనుమతులు, ల్యాండ్ యూజ్, సెట్బ్యాక్‌లు, పార్కింగ్, పర్యావరణ ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించి మాత్రమే నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలి. అయితే ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం వేగంగా కొనసాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కసారి కూడా పరిశీలించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది సాధారణ నిర్లక్ష్యం కాదని అధికారుల బాధ్యతారాహిత్యం పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల ఆరోపణల ప్రకారం కొంతమంది అవినీతి అధికారులకు భారీ మొత్తంలో లంచాలు చెల్లిస్తే ఎలాంటి నిర్మాణమైనా ప్రశ్నించరనే పరిస్థితి నెలకొంది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వాటికే రక్షణగా నిలుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులే వాటిని ఉల్లంఘించే వారికి అండగా నిలిస్తే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావాల్సిన అనుమతి రుసుములు, అభివృద్ధి ఛార్జీలు, ఇతర ఆదాయం భారీగా నష్టపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కొందరు అక్రమార్కులు కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే అధికారులు మౌనంగా ఉండటం వెనుక అసలు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రిసార్ట్‌కు అన్ని చట్టబద్ధ అనుమతులు ఉన్నాయా.? లేక అధికారుల అండతోనే అక్రమంగా నిర్మాణం కొనసాగుతోందా.? అనే అంశాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు, లేఅవుట్ వివరాలు, పన్ను చెల్లింపులు, టౌన్ ప్లానింగ్ అనుమతులను బహిర్గతం చేయాలని కోరుతున్నారు.తుర్కయంజాల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా స్పందన లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ప్రభుత్వం అవినీతిపై కఠిన వైఖరి అవలంబిస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు మాత్రం అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.బ్రాహ్మణపల్లి లో నిర్మాణంలో ఉన్న ఈ రిసార్ట్‌పై వెంటనే సమగ్ర విచారణ నిర్వహించి, అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినట్లు తేలితే ఆలస్యం చేయకుండా కూల్చివేయాలని, బాధ్యులైన యజమానులతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై కూడా శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. "అక్రమాలకు అండగా నిలిచే అధికారులపై చర్యలు లేకపోతే ఇలాంటి నిర్మాణాలు మరింత పెరిగి ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది" అని వారు హెచ్చరిస్తున్నారు.


# ఉప్పల్ భగాయత్ ఫేజ్-2లో ట్రాఫిక్ కష్టాలు - తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు



ఉప్పల్ భగాయత్ ఫేజ్-2 ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతోంది. ఓవైపు ఉప్పల్-నార్లపలి ఎలివేటెడ్ కారిడార్ పనులతో వాహనాలు మళ్లింపుతో రద్దీ పెరగ్గా మరోవైపు ప్రధాన రహదారిపై గణేశ్ విగ్రహాల విక్రయాల వల్ల మరిన్ని ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటోంది. ఫలితంగా ఆ ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. పిల్లలు స్కూల్స్‌కు, పెద్దలు ఆఫీస్‌లకు వెళ్లేటప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు.. స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎలివేటెడ్ కారిడార్ పనులతో : ఉప్పల్ భగాయత్ ఫేజ్-2 ప్రధాన రహదారి గుండా వేలాదిమంది వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డు నాగోల్, రామంతపూర్‌కు వెళ్లేందుకు షార్ట్ కట్ కూడా. ఇప్పటికే ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనుల వల్ల చాలా వాహనాలను ఇటువైపు మళ్లించారు. ఫలితంగా ఈ రహదారిలో మరింతగా వాహనాల రద్దీ పెరిగిపోయింది. దీనికి తోడు ప్రధాన రహదారి వెంబడి భారీ వినాయక విగ్రహాలు విక్రయాలు జరగడం వల్ల భగాయత్ ఫేజ్-2కు మరిన్ని ట్రాఫిక్ కష్టాలు తెచ్చిపెట్టింది.ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రధాన రహదారి వెంబడి గణేష్ విగ్రహాల తయారీ, విక్రయాలకు అధికారులు అనుమతులు ఇస్తున్నారు. విగ్రహాలను కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలు వాటిని తరలించేందుకు భారీ వాహనాలు తీసుకొచ్చి ఎక్కడపడితే అక్కడే నిలుపుతారు. దీనితోపాటు రోడ్డును ఆక్రమించి చిరు వ్యాపారులు అమ్మకాలు జరుపుతున్నారు. ఫలితంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలా చేస్తే ట్రాఫిక్ సమస్యలకు చెక్ : గణేశ్ విగ్రహాల విక్రయాలు పూర్తయ్యాక పగిలిన, అమ్ముడుపోని పీవోపీ విగ్రహాలను ప్రధాన రహదారిపైనే, చెత్త కుప్పల వద్దనే వదిలేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటివరకు ఆ వ్యర్థాలను పూర్తిగా తొలగించలేదన్నారు. ఈ విగ్రహాల విక్రయాలను మరోచోటికి తరలిస్తే ట్రాఫిక్‌తోపాటు కాలుష్య సమస్యలు కూడా తీరుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రజా ప్రయోజనాలు, వ్యాపార అవసరాలను సమతుల్యం చేసే విధంగా భగాయత్ ఫేజ్-2 ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ప్రధాన రహదారిపై విగ్రహాల విక్రయాలకు అనుమతి నిరాకరించి,.. ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర రమేష్ నాయక్‌కు రూ.3 లక్షల ఎల్ఓసీ అందజేత





VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.9402/CMRF-LOC/2026, Dated:16-07-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI VENKAT REDDY KOMATIREDDY, Hon'ble MINISTER FOR ROADS & BUILDINGS, CINEMATOGRAPHY, dt.:14-07-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of KORRA RAMESH, S/O KORRA MOTHI RAM, 1-35, LOYAPALLY, MANCHAL, RANGAREDDY, RANGA REDDY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.3,00,000/-(Rupees Three Lakh Only) to undergo AE.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI VENKAT REDDY KOMATIREDDY,
Hon'ble MINISTER FOR ROADS & BUILDINGS,
CINEMATOGRAPHY

Copy to:
KORRA RAMESH,
S/O KORRA MOTHI RAM,
1-35, LOYAPALLY, MANCHAL, RANGAREDDY, RANGA REDDY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

**ఇబ్రహీంపట్నం :**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల్ మండలం లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర రమేష్ నాయక్ (తండ్రి: మోతీరాం నాయక్) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల భారం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, టీపీసీసీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి స్పందించి సహాయం అందించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బాధితుడికి రూ.3 లక్షల ఎల్ఓసీ (Letter of Credit) మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీని ఈరోజు కొర్ర రమేష్ నాయక్ సోదరుడు కొర్ర భాస్కర్ నాయక్కు మర్రి నిరంజన్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా కొర్ర రమేష్ నాయక్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఆపద సమయంలో వెంటనే స్పందించి తమకు అండగా నిలిచిన మర్రి నిరంజన్ రెడ్డి గారికి, అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ హాట్‌స్పాట్ థర్మల్ కెమెరా - విద్యుత్ లోపాలకు ఇక చెక్!



: సాధారణంగా కెమెరా అంటే మన కంటికి కనిపించే రంగుల ప్రపంచాన్ని బంధిస్తుంది. కొత్తగా మన కంటికి కనిపించని ఉష్ణాన్ని రంగుల్లో చూపించే టెక్నా లజీ అందుబాటులోకి వచ్చింది. మొబైల్ ఫోన్?కు కనెక్ట్ చేసుకొని వాడే ఈ థర్మల్ కెమెరాతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించకుండా ఆపుతుంది. మన స్మార్ట్ ఫోన్?కు చిన్న కెమెరాను అమర్చడం ద్వారా చుట్టుపక్కల ఉన్న వస్తువుల ఉష్ణోగ్రతలను క్షణాల్లో స్క్రీన్ పై చూడొచ్చు. ప్రస్తుతం పరిశ్రమలు, విద్యుత్ సంస్థలు, సాంకేతిక నిపుణులు విస్తృతంగా ఈ పరికరం వినియోగిస్తున్నారని, రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి వస్తుందంటున్న నిర్వాహకుడు అశోక్?తో మా ప్రతినిధి సూరిబాబు చెబుతున్నారు.మొబైల్ హాట్‌స్పాట్ థర్మల్ కెమెరా - విద్యుత్? లోపాలకు ఇక చెక్! )ప్రశ్న : మొబైల్ హాట్‌స్పాట్ థర్మల్ కెమెరా అంటే ఏమిటి ? ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది విద్యుత్ లోపాలను అధిగమించేందుకు, ఈ తరహా సమస్యల నుంచి రక్షణ పొందేందుకు, సమస్యలకు ముందుజాగ్రత్తలు తీసుకునే విషయంలో భద్రతపై దృష్టి సారించేందుకు థర్మల్? కెమెరా ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యుత్?కు సంబంధించి? జీరో ఇంటరప్షన్స్? రావాలని సంస్థ అడుగులు వేస్తోంది. గతంలో దీనికి సంబంధించి సేఫ్టీ ఎక్స్?పోలో పాల్గొన్నాం. దీనికోసం ఆ కార్యక్రమంలో వివరించాం. ఈ పరికరం వల్ల విద్యుత్? సమస్యలు, రెడ్? హాట్?స్పాట్స్? వస్తే సులువుగా తెలుసుకోవచ్చు. ఇంటరప్షన్? ఎక్కడ వస్తుందో గుర్తించవచ్చు. సమస్యకు అనుగుణంగా పరిస్థితులను చక్కబెట్టవచ్చు.ప్రశ్న : ఇది ఏయో రంగాల్లో వినియోగిస్తున్నారు ?
ఈ టెక్నాలజీని మిసైళ్లలో ఉపయోగిస్తున్నారు. దీనిని డీఆర్‌డీవో, ట్రాన్స్?కో వారూ ఉపయోగిస్తున్నారు. వీరు వినియోగించే యంత్రాలు 110 కేవీ, 220 కేవీ విద్యుత్?ను వినియోగిస్తాయి. దీంతో అవి అధిక ఉష్ణోగ్రతతో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఇది వారికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ఈ నేపథ్యంతో పెద్దపెద్ద సంస్థలు సైతం దీనిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి.ప్రశ్న : అండర్?గ్రండ్? విద్యుత్ కనెక్షన్లలో ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది? గతంలో మన ప్రభుత్వం విద్యుత్ సమస్యలను పలుమార్లు ప్రస్తావించారు. విద్యుత్ కనెక్షన్లలో ఎప్పటికప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పుకొచ్చింది. దీంతో ప్రత్యామ్నాయ విద్యుత్?ను అనేక మంది వినియోగించుకుంటున్నారు. రానున్న ఫ్యూచర్? సిటీలో పూర్తిగా అండర్?గ్రౌండ్? విద్యుత్? కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో చిన్న సమస్యలు వచ్చినా ప్రజలకు ఎలాంటి సమస్యలూ రాకూడదని సీఎం అన్నారు. దీనికోసం ఈ థర్మల్ కెమెరా ఎంతగానో ఉపయోగపడుతుంది. గ్రౌండ్?లోని విద్యుత్ వైర్లలో లీకేజీలను ఈ థర్మల్? కెమెరా సాయంతో సులువుగా గుర్తించవచ్చు.ప్రశ్న : సందేహం కలిగిన ప్రాంతాల్లోనే దీనిని ఉంచితే సరిపోతుందాసందేహం కలిగిన ప్రాంతాల్లోనే దీనిని ఉంచితే సరిపోతుంది. ఉదాహరణకు థర్మల్? కెమెరాను ఫోన్‌కు కనెక్ట్ చేశాక ఫోన్?లో దీనికి సంబంధించిన యాప్ ఇన్‌స్టాల్ చేయాలి. గదిలోని లైట్‌పై ఫోకస్ చేస్తే అక్కడి ఉష్ణోగ్రత సంబంధిత ప్రాంతంలో పాయింట్‌అవుట్? చేస్తుంది. దీంతో సమస్యలను తేలికగా గుర్తించవచ్చు. 33 కేవీ, 11 కేవీ లైన్లలో సులువుగా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. దీంతో ఆస్తినష్టాన్ని, ప్రాణ నష్టాన్ని నిలువరించగలుగుతాం.
ప్రశ్న : వర్షాకాలంలో ఇది ఉపయోగపడ్డుతుందాఇది అన్ని కాలాల్లోనూ పనిచేస్తుంది. దీన్ని అప్?గ్రేడ్ చేస్తే స్కాడాలో మొత్తం కనిపిస్తుంది. మనం నడుచుకుంటూ వెళ్లే సందర్భాల్లో దీనిలో వాక్ ప్రోగ్రామ్?ను సెట్? చేసుకోవచ్చు. కదిలే స్థితిలోనూ ఉష్ణోగ్రతలను, ప్రమాదాలను గుర్తించవచ్చు.ప్రశ్న : ఇది అందుబాటులోకి వచ్చాక ఎన్నింటిని విక్రయించారు?మా దగ్గర నిత్యం ఇవి అమ్ముడవుతునే ఉంటాయి. ఇది కొత్త టెక్నాలజీ. విద్యుత్? లోపాలను సులువుగా గుర్తించవచ్చు. ప్రతి ఒక్కరూ దీనిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

# మాల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా దొంతమోని శ్రీకాంత్ గౌడ్‌కు నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**యాచారం :**
యాచారం: యాచారం మండలంలోని మాల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. యాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన దొంతమోని శ్రీకాంత్ గౌడ్ను గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా, పాక భాస్కర్ యాదవ్ను ఉపాధ్యక్షుడిగా, దేరంగుల రమేష్ను యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. రెండో దశలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.నియామక పత్రం అందుకున్న గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గౌరారం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడకంటి శేఖర్ గౌడ్, చీర శేఖర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం జయప్రకాశ్ (జగన్), ముంత గణేష్, కొప్పుల వెంకటేష్, వరికుప్పల తిరుమలేశ్, మాజీ 4వ వార్డు సభ్యుడు దేరంగుల్ల కృష్ణ, షెల్లీ దేవాధర్, మాస బాలరాజు, గిరి గాలయ్య, దేరంగుల్ల ఈశ్వర్, సోపరి శ్రీనివాస్, కలకొండ పర్వతాలు, కలకొండ మల్లేష్, పాల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..